# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 17 జులై 2024 | పేజీలు 9


## విమానాశ్రయం పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రేణిగుంట విమానాశ్రయం సంబంధించిన హార్టికల్చర్, లైటింగ్ సంబంధిత పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి అని జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నందు తుడా విసి, ఆర్ అండ్ బి అధికారులతో విమానాశ్రయ బ్యూటిఫికేషన్, తగినంత లైటింగ్ ఏర్పాటుపై సమీక్షిస్తూ రేణిగుంట విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో తుడా అధికారులు హార్టికల్చర్ మొక్కల మెయింటెనెన్స్, బ్యూటిఫికేషన్ చర్యలు కొనసాగేలా తీసుకోవాలన్నారు. అలాగే మీడియన్ లైట్ల త్వరితగతిన ఏర్పాటు చేసి లైటింగ్ బ్లాక్ స్పాట్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రహదారులు భవనాల శాఖ వారు ఎయిర్ పోర్టు సమీప కూడలిలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విసీ తుడా ఇంఛార్జి వెంకట్ నారాయణ, ఆర్ అండ్ బి డీఈ నాగమల్లయ్య పాల్గొన్నారు.



## రెవెన్యూ సమస్యలను
# సత్వరమే పరిష్కరించాలి

**జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత నెల 25, 26 తేదీలలో కుప్పం పర్యటన సందర్భంగా నిర్వహించిన ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కరంలో భాగంగా ప్రజలు రెవెన్యూకు సంబంధించి సమస్యల పరిష్కరించాలని ముఖ్యమంత్రికి అందజేసిన ఫిర్యాదులను గురువారం నాటి కల్లా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ క్యాంపు ఆఫీసు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా అందిన సమస్యల అర్జీలు, రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం పర్యటనలో భాగంగా అందిన అర్జీలు, ముఖ్యమంత్రి సహాయ నిధికి అందిన అర్జీలు, ఏపి సేవా సర్వీసులు వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, తహశీల్దార్లుతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత నెల 25, 26 తేదీలలో కుప్పం పర్యటన సందర్భంగా నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కరంలో భాగంగా ప్రజలు రెవిన్యూ వివిధ రకాలకు సంబంధించి సమస్యల పరిష్కరించాలని ముఖ్యమంత్రికి అందజేసిన ఫిర్యాదులను గురువారం నాటికి పరిష్కరించాలని సంబందితా ఆర్డీఓలను, తహశీల్దార్లను ఆదేశించారు. 2024 జూన్ 18 నుండి జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా అందిన అర్జీలను శాఖల వారీగా పంపడం జరిగిందని, ప్రతి శాఖ అధికారి రెండు గంటలకు ఒకసారి శాఖాపరంగా మెయిల్స్‌ను పరిశీలించుకోవాలని వారికి సంబంధించిన ఫిర్యాదులు

మిగతా 2లో

## జమ్మికుంట చెరువు
# దురాక్రమణ



**తీగలాగితే డొంక కదిలింది**

**9.32 ఎకరాలు గల భూ స్వామికి**

**అసైన్డ్ భూమి 6.41 ఎకరాల పంపిణీ**

**ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు**

**అమరావతి, మేజర్‌న్యూస్:**
మండలంలోని శెట్టిపేట గ్రామ పంచాయతీ, శెట్టిపేట రెవిన్యూ సర్వే నెంబర్ 172లో 25.15 ఎకరాల జమ్మికుంట అనే చెరువును తమ అధికార బలంతో చౌడేపల్లి మాజీ మండలాధ్యక్షులు శ్రీరాం రెడ్డి ప్రకాష్ ఆక్రమించుకొని మామిటి చెట్లు నాటినారు. మామిడి చెట్లు ప్రస్తుతం పెద్దపెద్ద వృక్షాలుగా పెరిగాయి. అప్పటి నుండి ఇటువైపు ఎవరూ రాకుండా చూసుకునేవారు. అప్పటి నుండి ఏ పార్టి అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి తన భూములను కాపాడుకోవడం కోసం పార్టీ ఫిరాయించే వారు. అయితే గత ప్రభుత్వంలో ఆయన కుమారుడైన శ్రీరాం భరత్ వరుణ్ సర్పంచ్‌గా ఏకగ్రీవం కావడంతో మళ్ళీ అతనిదందా కొనసాగింది. ఈ మధ్య దేవాదాయ భూముల విషయంలో ఏ ఊరురా నీది? చౌడేపల్లికి మేము సర్పంచులం మా అనుమతిలేనిది చౌడేపల్లిలో ఒక్క ఇటుక కూడా పెట్టలేవని, మేము నడి బస్టాండులో కొడతామని మాట్లాడారు.

సదరు జర్నలిస్టు అదేవిధంగా వార్త కథనాలు రాయడం చేశాడు. జమ్మికుంట చెరువు ఆక్రమణపై చౌడేపల్లి తహసీల్దార్‌కు పిర్యాదు చేశారు. అయితే ఎన్ని రోజులైన రెవెన్యూ శాఖ పట్టించుకోలేదు. అయితే తీగలాగితే డొంక కదిలింది. శ్రీరాంరెడ్డి ప్రకాష్‌కు శెట్టిపేట గ్రామ పంచాయతీ శెట్టిపేట రెవెన్యూ పైకి జమ్మికుంట చెరువు సర్వేనెంబర్ 172 విస్తీర్ణం 25.15 ఎకరాలు ఉంది.దీని ప్రక్కనే గల 173 సర్వే నెంబర్ లో ఆయనకు భూమి కలదు. 173/2 నందు 0.27 సెంట్లు,173/3 నందు 0.41 సెంట్లు,173/6లో 0.84 సెంట్లు,173/7లో 0.48 సెంట్లు, 173/8లో 0.03 సెంట్లు, 173/9లో 0.7సెంట్లు, 173/10బిలో 0.71 సెంట్లు, 174/4లో 0.58సెంట్లు 166/4లో 3.02 సెంట్లు, 168/2లో 2.28 సెంట్లు భూమి కలదు. అంతే కాదండోయ్ అసైన్‌మెంట్ యాక్ట్ 1977 ప్రకారం ఒక వ్యక్తి పేరున 5 ఎకరాల భూమి గనుక ఉంటే అతను అసైన్‌మెంట్ పట్టా

మిగతా 2లో

# కాసులకైతే మా స్టేషన్

**కేసులకైతే రెవెన్యూ, మైనింగ్ అక్రమ రవాణా వాహనాలకు ప్రత్యేక మాముళ్ల రేటు**

**వీఆర్ఓ, వీఆర్ఏల ఫిర్యాదులు భేఖాతర్**

**నాయకులు చెబితేనే స్పందిస్తాం**

**ఈ స్టేషన్ తీరే వేరు**

గూడూరు గ్రామీణ పోలీస్ స్టేషన్ నేరాల నియంత్రణ కంటే కాసుల కలెక్షన్‌కే ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ అవినీతి కేంద్రం గా మారింది. యధా రాజా తధా ప్రజ" అన్నట్లుగా ఈ స్టేషన్ పోలీస్ తీరు కనిపిస్తోంది.



వివరాలు 2లో

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం టెండర్లులో అవినీతి

**లక్షల్లో మాజీ ట్రస్టుబోర్డు మెంబర్లు కక్కుర్తి**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:**
శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో రోజు రోజుకు అవినీతి అక్రమాలు వైయస్సార్ పార్టీ అధికారంలో మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు అవినీతి అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. అవినీతి టెండర్లను పని విలువ కంటే ఎక్కువ వేసుకుని కమీషన్లు దండుకొని శివయ్య ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి కొట్టారు.

**కమీషన్ల టెండర్ల బాగోతాలు...**

గత ప్రభుత్వంలో 2022-23 సంవత్సరాల్లో 1,59,000, 2లక్షలు వేసిన టెండర్లు ధర్మరాజుల స్వామీ తిరునాళ్లు కేవలం 59 వేలకే టెండర్ వేయడం ఆశ్చర్య పరుస్తున్నాయి. గత ప్రభుత్వంలో వేసిన టెండర్ల బాగోతం తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడంమే గత వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చేసిన కమిషన్ల టెండర్ల వ్యాపారం ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. కేవలం ఒక ధర్మరాజు స్వామి తిరణాలకే ఇంత అవినీతి ఉంటే శ్రీకాళహస్తి ఆలయ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏ స్థాయిలో అవినీతి టెండర్లు వేసి ఎంత ఎంత కమిషన్ల మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి స్వాహా చేశారో అర్థమవుతుంది. శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం అధికారులు తక్షణమే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## మొండిబకాయల వసూలు కోసం నోటీసు అందించిన రెస్కో అధికారులు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘం లిమిటెడ్ (రెస్కో) కుప్పం అధికారులు మొండి బకాయిలు వసూలు కోసం విద్యుత్ వినియోగదారులక ఇంటి వద్దకే వెళ్లి నోటీసులను అందించారు. రెస్కో సంస్థ ప్రక్షాళన లో భాగంగా బకాయిల వసూలు కోసం రెస్కో పరిధిలోని అన్ని మండలాలు గ్రామాల లో విద్యుత్ వినియోగదారులకు 15.07.2024 నుండి ఇంటి వద్దకే వెళ్లి వారి చెల్లించాల్సిన నగదు మొత్తం మరియు జరిమానాను నోటీస్ రూపంలో ముద్రించి విద్యుత్ సర్వీస్ యొక్క బకాయిలు 30.06.2024 వున్నది అని ఈ నోటీసు అందిన పదిహేను దినముల లోపల చెల్లించవలసినదిగా తెలియజేస్తూ, లేనిచో ముందస్తు సమాచారం ఇవ్వకుండా విద్యుత్ సరఫరా నిలిపివేయుటకు సంస్థకు పై కనపరచిన చట్ట ప్రకారం కలదు అని నోటీసులు అందించారు.

## యోగ పోటీలలో విద్యార్థులకు మొదటి స్థానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కర్నాటక స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెంగళూరులో యోగ దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 14వ తేదీన జరిగిన ఇంటర్ స్టేట్ యోగా పోటీల్లో శ్రీకాళహస్తికి చెందిన ఆయిలం సుజాత తన ప్రతిభను కనబరిచి ఈ పోటీలో మొదటి స్థానం సాధించారు. శ్రీకాళహస్తి జయరాం రావు వీధిలో శ్రీ శివ సాయి యోగా సెంటర్ లో గురువు అయిన ఆయిలం సుజాత ఎంతో మందికి శిక్షణ అందిస్తున్నారు. ఈ పోటీల్లో శ్రీ శివ సాయి యోగా సెంటర్‌లో శిక్షణ పొందిన సోహిత రెండవ స్థానం. నవనీత్ మూడవ స్థానం సాధించారు. విద్యార్థులకు శ్రీ కాళహస్తి పట్టణ ప్రముఖులు అభినందించారు.

## మంత్రి కొల్లు రవీంద్రకు ఘన స్వాగతం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు ఘన స్వాగతం లభించింది. రెండు రోజుల పర్యట నిమిత్తం మంగళవారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న మంత్రికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.

## ర్యాగింగ్ డ్రగ్స్‌కి చర్యలు తీసుకోవాలి

### పోలీసులు విద్యార్థులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలి

### హెూం మంత్రి అనితకు రాగల ఆనంద్ వినతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత వైకాపాలనలో డ్రగ్స్, మారక ద్రవ్యాలు విచ్చలవిడిగా విద్యాలయాలకు సరఫరా చేశారని, డ్రగ్స్ ,ర్యాగింగ్ మాఫియాని నిరోధించడం కోసం విద్యార్థి సంఘాలు పోలీసులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందజేశారు. గంజాయికి కేంద్రంగా రాష్ట్రాన్ని వైసిపి ప్రభుత్వం మార్చిందని, దాని



మూలాలను కూకటివేళ్లతో తగిలించాలని కోరారు. గంజాయిపై ఉక్కు పాదం మోపాలని ముఖ్యంగా విశ్వవిద్యాలయాల్లో, విద్యాసంస్థల్లో గంజాయి మారకద్రవ్యాల సంస్కృతిని తీసుకొచ్చి వైసిపి నేతలు శాంతి భద్రతలు లేకుండా చేశారన్నారు. విద్యాసంస్థలపై పర్యవేక్షణ లేకుండా విద్య సంస్థల్లో సంస్కృతిని దెబ్బతీశారని మండి పడ్డారు. వీటన్నిటిపై ప్రత్యేక కమిటీలు వేసి డ్రగ్స్ గంజాయి మారకద్రవేయులపై ఉక్కు పాదం మోపాలని హెూం మంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వంలో తనపై పెట్టిన ఆక్రమ కేసులు తొలగించాలని ఆయన కోరారు.

## జమ్మికుంట చెరువు దురాక్రమణ

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోవడానికి అనర్హుడు. అయితే తన అధికార బలాన్ని ఉపయోగించి అక్కడే సర్వే నెంబర్ 182/2 నందు 6.41 ఎకరాల అసైన్ మెంట్ భూమికి పట్టాతీసుకున్నారు.శ్రీరాం రెడ్డి ప్రకాష్ పేరున 9.32 ఎకరాల భూమి ఉంటే కూడా తిరిగి అతని పేరున సర్వే నెంబర్ 182/2 లో నందు 6.41 ఎకరాల అసైన్ మెంటు భూమిని ఏవిధముగా పంపిణీ చేస్తారు.దీనికి తోడు జమ్మికుంట చెరువు చుట్టు ప్రక్కల అతని భూములు ఉన్నాయి కాబట్టి జమ్మికుంట చెరువు విస్తీర్ణం 25.15 ఎకరాలను కూడా తన ఆధీనం లోకి తెచ్చుకొని,తన అధికార బలాన్ని ఉపయోగించుకొని పూర్తిగా పూడ్చివేసినాడు.ఇప్పుడు అక్కడ జమ్మికుంట చెరువు దాఖలా లేదు.మామూలుగా గ్రామపంచాయతీ ఆద్వర్యంలో చేపల చెరువులను వేలం వేస్తుంటారు.ఐతే శెట్టి పేట గ్రామపంచాయతీ నందు జమ్ముకుంట చెరువును వేలం వేయడం లేదు. అక్కడ జ్ఞానమ్మ చెరువును మాత్రమే వేలం వేస్తున్నారు.ఐతే తన పేరున 9.32 ఎకరాల భూమి ఉన్ననూ అసైన్ మెంట్ భూమి పట్టాచేయించుకోవడం ఎంతవరకు సమంజసమో కాస్త ప్రజలు ఆలోచించండి. ఈ విధముగా ప్రజా ప్రతినిధిగా ఉంటూ ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన వారే ఆక్రమించుకుంటుంటే ఎలా చెప్పండి.ఐనా సదరు జమ్మికుంట చెరువును ఆక్రమణపై రెవెన్యూ సిబ్బందికి పిర్యాదు చేస్తే పట్టించుకోని రెవిన్యూ అధికారులు, తాహశిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసినా నిమ్మకు నీరెత్తిన అధికారులు, సదరు అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంది.



## రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూకు సంబంధించి క్షేత్ర స్థాయిలో తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, విఆర్ఓలు పరిశీలించి చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం పై ఆర్ డి ఓ లు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కుప్పం పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు అందిన ఫిర్యాదులను పరిష్కరించదగిన వాటిని పరిష్కరించి, పరిష్కరించలేని వాటికి సంబంధించి నివేదికను జెసికి అందజేయాలని సంబందితా ఆర్‌డిఓలను ఆదేశించారు. అర్జీదారుల సమస్య ఎందుకు పరిష్కరం కాలేదో ని ఎండార్స్మెంట్ ద్వారా అర్జీదారునికి పంపించి సంబంధిత నివేదికను వెబ్ సైటు నందు అప్ లోడ్ చేయాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు.ఏపిసేవా ద్వారా అందించే రెవెన్యూ సేవలలో బియాండ్ ఎస్ఎల్ఏ లో కొన్ని మండలాలలో చాలా ఎక్కువుగా ఉన్నాయని వాటిని వెంటనే పరిశీలించి తగించాలని తహశీల్దార్ల ను ఆదేశించారు.ఈ నెల 18 న కుప్పం లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కరం అనంతరం పై అంశాలపై శాఖల వారిగా సమీక్ష ఉంటుందని అంతలోగా పెండింగ్ లేకుండా సమస్యలు పరిష్కరించి నివేదికను అందజేయాలని ఆర్ డి ఓ లను,తహశీల్దార్లను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు డిఆర్ఓ బి.పుల్లయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భవానీ, డిఎస్ఓ శంకరన్, డి ఎల్ డి ఓ రవి కుమార్, ఏడి సర్వే గౌస్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

## కాసులకైతే మా స్టేషన్

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:**

గూడూరు గ్రామీణ పోలీస్ స్టేషన్ నేరాల నియంత్రణ కంటే కాసుల కలెక్షన్ కే ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ అవినీతి కేంద్రం గా మారింది. యధా రాజా తధా ప్రజ" అన్నట్లుగా ఈ స్టేషన్ పోలీస్ తీరు కనిపిస్తోంది. అక్రమ గ్రావెల్ తెల్లరాయి, ఇసుక తరలింపు రవాణా వాహనాలు ఈ స్టేషన్‌కు ఆదాయ మార్గంగా మారాయి. రవాణ చేసే సరుకును బట్టి ఇక్కడి సిబ్బంది ఒక్కో వాహనానికి ఒక్కో రేటు నిర్ణయించి నెల మామూళ్లు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మామూళ్లు ఇవ్వని వాహనాలను అదును చూసి స్టేషన్ కు తీసుకురావడం దారికి రాకుంటే కేసులు కట్టి వేధించడం లో ఈ స్టేషన్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహారిస్తుంటారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అక్రమ కేసులు సాధింపులకు ఈ స్టేషన్లో ఓ పోలీస్ బాస్ కు ప్రత్యేక పేరుంది. అక్రమ గ్రావెల్ రవాణా చేసే వారు నెలకు ఇంత అని మామ్ముళ్లు కట్టకుంటే సులభంగా ఊరుకోరు. అదే గ్రావెల్ అక్రమ రవాణా పై ఏ గ్రామస్థులైనా ఫిర్యాదు చేస్తే మాత్రం అది తమ పరిధి కాదని రెవెన్యూ,మైనింగ్ అధికారులకు చెప్పాలని సులువుగా చెప్పేస్తారు. ఓ గ్రామ పరిధిలో జరుగుతుండిన అక్రమ గ్రావెలింగ్ పై స్థానిక విఆర్ఓ, విఆర్ఏ పోలీసుల దృష్టికి తీసుకురాగా నిర్లక్ష్యం గా వ్యవరించినట్లు తెలిసింది.

**అధికార పార్టీ నాయకులదే హవా....**

అధికార పార్టీ నాయకులు చెబితే తప్ప తాము స్పందించమని, మీరూ స్పందించాల్సిన అవసరం లేదని రెవెన్యూ సిబ్బందికి సలహాలు ఇచ్చినట్లు సమాచారం. రేషన్ బియ్యం తరలింపు స్మగ్లర్ లకు కూడా స్వేచ్ఛ గా వ్యాపారం సాగించుకునేందుకు ఈ స్టేషన్ లో ఓ ప్రత్యేక రేటు ఉందని ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల అక్రమ బియ్యం రవాణా వాహనంలో పట్టుకున్న బియ్యం బస్తాలలో కూడా స్టేషన్‌కు రాగానే కొన్ని బస్తాలు మాయం అయ్యాయని తెలుస్తోంది. ఈ మధ్యే అక్రమంగా ఏర్పడిన గ్రావెల్ సిండికేట్ మాఫియాకి కూడా స్టేషన్ నుంచి పూర్తి స్థాయి సహకారం అందిస్తున్నట్లు బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రావెల్ సిండికేట్ రూట్ లోకి రాని వాహనాలను వారి దారికి చేర్చడం లో స్టేషన్ నుంచి గత నెల రోజులు గా స్పెషల్ క్యాంపియన్ జరుగుతున్నట్లు పలువురు వాహన యజమానులు వాపోతున్నారు. ఆటో, ట్రాక్టర్, టిప్పర్, జేసీబీ ఇలా ప్రతి వాహనానికి ఓ రేటు నిర్ణయించి వసూలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. సహజ వనరుల అక్రమ రవాణాకు వాహన యజమానులకు ప్రత్యేక సమయం కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. ఇకనైనా ఈ స్టేషన్ పై జిల్లా నూతన ఎస్పీ దృష్టి సారించి అవినీతి సిబ్బంది భరతం పట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఎస్పీ ఎల్ సుబ్బ రాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే చట్టానికి లోబడి పోలీస్ శాఖ పనిచేస్తుందని మీడియాకు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించినా ఇక్కడ మార్పు లేక పోవడంపై పలు ఆరోపణలు వస్తున్నాయి. ప్రజలు, పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు శాంతి భద్రతల పరిరక్షణ కు తమ వంతు బాధ్యతగా పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**అక్రమ రవాణాపై చర్యలు తీసుకుంటాం...** తహసీల్దార్ కరుణాకర్ అక్రమంగా తరలించే రేషన్ బియ్యం, గ్రావెల్, ఇసుక వాహనాలపై తమ దృష్టికు వస్తే చర్యలు తీసుకుంటామని గూడూరు తహసీల్దార్ కరుణాకర్ 'మేజర్‌న్యూస్' ప్రతినిధితో పేర్కొన్నారు.



## ఎస్వీయూఎన్‌టీఈయూ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎస్వీ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ యూనియన్ గెలుపొందిన అధ్యక్షులు గుర్రంకొండ శ్రీధర్, సెక్రటరీ, సుబ్రహ్మణ్యంకు మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు మంగళవారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జువాలజీ హెడ్ డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ అంజన్ బాబు, డాక్టర్ ఆదిశేషయ్య డాక్టర్ జై చంద్ర రెడ్డి, నాయకులు జూనపూడి ఎగ్రా మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ్, జాతీయ నాయకులు, నరేంద్రబాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సూరి పాక వాసుదేవరావు, ఉమ్మడి చిత్తూరు జిల్లా సీనియర్ నాయకులు, పులికుంట్ల గోపి, తిరుపతి పట్టణ అధ్యక్షులు పునభాగం వెంకటేష్, నగిరి నియోజకవర్గం ఇంచార్జ్ శివయ్యలు పాల్గొన్నారు.



## ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలకు విశేష స్పందన

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి స్విమ్స్ ఆధ్వర్యంలోని శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో మంగళవారం కొటాల పిహెచ్‌సి పరిధిలోని మల్లయ్యపల్లి, మండపంపల్లి లో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేష సంఖ్యలో విచ్చేసి ఈ పరీక్షలు చేయించుకున్నారు. తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. ఇందులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించేందుకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను గుర్తించేందుకు పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు మహేష్, లోకేష్, చంద్రగిరి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ బి.కుసుమ, డాక్టర్ ప్రియాంక, స్విమ్స్ శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ డి.పద్మావతి, డాక్టర్ చైతన్య భాను, రేడియాలజిస్టులు, నర్సింగ్ సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది, ఎంల్ హెచ్ పిలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## డెంగీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** డెంగ్యూ వ్యాధి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ అసిస్టెంట్ పట్టు బాలకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పచ్చికాపలం, వెదురు కుప్పం బాలుర వసతిగృహంలో డెంగ్యూ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు డయేరియా, విష జ్వరాలు వ్యాపించినప్పుడు పచ్చికాపలం వైద్యాధికారిని సంప్రదించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. జ్వరాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీవిద్యా డిగ్రీ కళాశాల జాబ్ డ్రైవ్‌లో 22మంది ఎంపిక

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు మున్సిపాలిటీ, గోవింద పాలెంలోని శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాలో 24/7 ఏఐ ప్రముఖ ఎంఎన్సి కంపెనీలో ఉద్యోగాలకు 140మంది పాల్గొనగా వివిధ దశలలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో 22 మంది అభ్యర్థులు నియామకం చెందినట్లు మ్యాజిక్ బస్ ఫౌండేషన్ చిత్తూరు జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ పి.వెంకట ప్రసాద్ తెలియజేశారు. ఎన్నికైన అభ్యర్థులకు హెచ్‌ఆర్ మేనేజర్లు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ విద్యా కళాశాల చైర్మన్ డాక్టర్ జి.ఉమామహేశ్వర్, ప్రిన్సిపాల్ యం.మాణిక్యం, అధ్యాపకులు పాల్గొని ఉద్యోగాలకు ఎన్నికైన అభ్యర్థులను అభినందించారు.



## కాడిచేనుకుంటలో ఏనుగులు తిష్ట

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ చుక్కావారిపల్లి సమీపంలో కాడిచేను కుంట వద్ద మదురమలై అటవీ ప్రాంతంలో దాదాపు 13 ఏనుగులు తిష్టవేశాయి. చుట్టు పక్కల రైతులు బాణసంచాతో ఎంత ప్రయత్నించినా ఫలితం లేక వెనుతిరిగారు. కావున వెంటనే అటవీ శాఖ అధికారులు ఏనుగులు పంటలపై పడి ధ్వంసం చేయకమునుపే వాటిని మధురమలై అటవీ ప్రాంతం నుండి తరిమివేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## గత పాలకుల నిర్లక్ష్యమే పారిశుద్ధ్య లోపం

- గత ప్రభుత్వం చిన్న చిన్న పనులను సైతం పక్కన పెట్టి కాలయాపన
- సమర్థవంతమైన నాయకుడికి పట్టం కట్టిన నియోజకవర్గ ప్రజలు
- పారిశుద్ధ్య లోపంపై వందలాది అర్జీలు
- సమస్యల పరిష్కారానికై అనునిత్యం అధికారులతో చర్చలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలోని రాయలపురం, నూకలగుంట నుండి విజయ నగర్‌కాలనీ మీదుగా తొండవాడ డ్రైనేజీ కాలువలోకి డ్రైనేజ్‌ని కలిపే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. మంగళవారం చంద్రగిరి విజయనగర్ కాలనీని ఎమ్మెల్యే నాని సందర్శించారు. పంచాయతీ పరిధిలో రోడ్లు మరమ్మతులను చేసేటప్పుడు మురుగు కాలువలు కూడా కచ్చితంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం కావడంతో రోడ్లలో వర్షపు నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. రెవెన్యూ పంచాయతీ ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో ప్రణాళిక రూపొందించి తొందరగా సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఏదైనా దీర్ఘకాలిక సమస్యలు ఉంటే మండల నాయకుల ద్వారా తన దృష్టికి తీసుకువచ్చి సమస్యను త్వరిత గతిన పరిష్కరించు కోవాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉమ్మడినాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## తిరుపతి కలెక్టర్‌తో చర్చలు సఫలం

### ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మంగళపూరి సురేష్

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** డక్కిలి బాలయోగి గురుకుల పాఠశాల ఐదోవ విద్యార్థిని అడసనపల్లి సరీన గురుకుల పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే బాధిత కుటుంబానికి న్యాయం చేసేంతవరకు బాలిక మృతదేహాన్ని ఖననం చేయబోమని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎమ్మార్పీఎస్ ప్రకటించడం జరిగింది. అనంతరం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ఆదేశాల మేరకు డక్కిలి ఎమ్మార్వో శ్రీనివాసులు, వెంకటగిరి సిఐ సంగమేశ్వరరావు మృతదేహం దగ్గరకి పంపించి చర్చిలు జరిపించి ఎమ్మార్పీఎస్ నాయకులతో చర్చలు జరిపించడం జరిగింది. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు పెట్టిన డిమాండ్స్ పాఠశాల సిబ్బందిపై సస్పెన్షన్, రూ.25లక్షల ఎక్స్గ్రేషియా, ఇద్దరు పిల్లలకు నాణ్యమైన విద్య, కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం, ఇళ్ల స్థలం, ఇల్లు ఇవ్వాల్సిందిగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి డిమాండ్ చేసింది. డిమాండ్స్‌కు ఆమోదం తెలిపిన కలెక్టర్ ఫోన్లో మాట్లాడి బాధితులతో కలిసి ఎమ్మార్పీఎస్ నాయకులను కలెక్టర్ ఆఫీస్ రమ్మనడం జరిగింది. సోమవారం రాత్రి గురుకుల పాఠశాలలోనే ప్రిన్సిపాల్, ఇద్దరు సిబ్బంది పైన సస్పెండ్ చేయడం జరిగింది. అనంతరం మంగళవారం 12 గంటలకు బాధిత కుటుంబంతో కలిసి ఎమ్మార్పీఎస్ జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులతో కలెక్టర్‌తో భేటీ అయ్యారు. అనంతరం ఎమ్మార్పీఎస్ చేసిన డిమాండ్స్ వెంటనే కలెక్టర్ ఆమోదించి బాధితు కుటుంబానికి న్యాయం చేయడం జరిగింది. అందుకోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వెంకటగిరి నియోజకవర్గ తరఫున తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్లుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ పేదలపక్షాన నిలబడుతున్న కలెక్టర్‌కు అందరం మద్దతుగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వైకే విశ్వనాథ్ జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు, దుడ్డు రామకృష్ణ, వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు రాజేంద్ర, ఉదయ్, పల్లిపాటి రవి కంటి పల్లి మనీ అంకయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## తిరుపతి జిల్లా అధ్యక్షులుకు ఘనసన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెలగపూడి సచివాల యంలో రాష్ట్ర గిరిజన అధ్యక్షులు, పార్లమెంట్ అధ్యక్షులు ఎం.సుబ్బయ్యకు ఘనంగా సన్మానించి సత్కరించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి హయాంలో గిరిజనలు కోసం ఎన్నో పోరాటాలు, అక్రమ కేసులు పెట్టించుకుని మూడు నెలలు జైలు జీవితం గడిపి జగన్మోహన్ రెడ్డి చేసే అరాచకాలు, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బియ్యపు మధుసూదన్ రెడ్డి చేసే అరాచకాలను ఎదురండి నిలబడి పోరాడిన వ్యక్తి అని సుబ్బయ్యని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు దారుణనాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా పట్టుకున్న మద్యం బాటిళ్ళు ధ్వంసం

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయం ఆవరణంలో మంగళవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవర శ్రీనివాసులు ఆధ్వర్యంలో గూడూరు సెబ్ ఏఈఎస్ రమేష్ బాబు సమక్షంలో అక్రమంగా పట్టుకున్న మద్యం బాటిళ్లను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా గూడూరు సెబ్ ఏఈఎస్ రమేష్ బాబు వాకాడు సెబ్ చేసిన ఆక్స్మికంగా తనిఖీ చేశారు, కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెబ్ పరిధిలోని ఉన్నటువంటి ఏరియాలో అక్రమంగా బిల్ షాపులు, నాటు సారాయి, గంజాయి అమ్మిన వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. సెబ్ పరిధిలోని ఇతర రాష్ట్రాల నుండి మద్యం తెచ్చి అమ్మిన మా దృష్టికి తీసుకురావాలని ప్రజలను ఆయన కోరారు. సెబ్ సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ సెబ్ సర్కిల్ పరిధిలోని కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో అక్రమంగా బెల్ట్ షాపులులో నిర్వహిస్తున్న 417 మద్యం బాటిల్స్‌లో పట్టుకొన్ని ప్రభుత్వ నిబంధన ప్రకారం గూడూరు సెబ్ ఏఈఎస్ రమేష్ బాబు సమక్షంలో ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ జయరావ్,కానిస్టేబుల్స్ బాలసుబ్రమణ్యం, హరి బాబు, రాజశేఖర్, మునిరాజ్, తదితరులు ఉన్నారు.



**CHANGE OF NAME**

**CHENCHAIAH NAIDU AMMU,** (Old Name) R/o, 1-13, Bandarlapalli, Pullaiahgaripalle, Chandragiri, Tirupati DT AP. Have Changed My Name as **VUPPALAPATI AMMULU** (New name), W/O VUPPALAPATI SUDHAKAR NAIDU

# టింపుల్‌కు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రూ.25 వేలు ఆర్థిక సాయం

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నగరంలోని స్థానిక సంతపేట బండ్ల వీధికి చెందిన 6వ తరగతి చదువు తున్న హెచ్. టింపుల్‌కు కలెక్టర్ సుమిత్ కుమార్ రూ.25 వేలు ఆర్థిక సాయంను మంగళవారం జిల్లా సచివాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు అందజేసారు. వివరాలలోనికి వెళితే... చిత్తూరు నగరం సంతపేటలోని స్థానిక బండ్ల వీధికి చెందిన లేట్ హరి కుమార్ కుమార్తె హెచ్. టింపుల్ జూలై 1 వ తేదీన జిల్లా సచివాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలిసి తనకు తల్లి దండ్రులు ఇద్దరూ మరణించారని, ప్రస్తుతం పెద్దమ్మ జయలక్ష్మీ సంరక్షణలో ఉన్నానని, వారే నా చదువు, వైద్య ఖర్చులు చూస్తున్నారని, వారు జీవనం సాగించడానికి కష్ట తరంగా కలదని, తన చదువు, ఆరోగ్య సంరక్షణకు తమను ఆదు కోవాలని జిల్లా కలెక్టర్ వారిని కోరడమైనది. స్పందించిన జిల్లా కలెక్టర్ మంగళవారం హెచ్.టింపుల్ కు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ కింద రూ.25వేలు ఆర్థిక సాయం మంజూరుకు సంబంధించిన చెక్కు టింపుల్ పెద్దమ్మ సంరక్షకురాలు జయలక్ష్మికి అందజేసారు. ఈ సందర్భంగా జయలక్ష్మి టింపుల్ కలెక్టర్‌కి ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమం లో సిపిఓ సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 18న కుప్పం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక : కలెక్టర్



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఈ నెల 18న గురువారం కుప్పం ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంను ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించను న్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా కుప్పం నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ముందడుగు వేసి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగు తున్నదని, నియోజక వర్గ, మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని, నియోజకవర్గ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం పొడిగింపు

**- జిల్లా కలెక్టర్ డా.ఎ.వెంకట**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం పథకాన్ని 2024-25 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ ఈనెల 12న జీవో ఎంఎస్ నెం. 82ను జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీం పొడిగింపునకు సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రతిపాదనలు పంపించగా ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వివరించారు. జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనుకోని అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్యసేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తరహాలో వైద్య సేవలు పొందవచ్చన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్యసేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత ఓపీ సేవలు పొందవచ్చని వివరించారు. ఈ పథకానికి డా. నందమూరి తారకరామారావు వైద్య సేవ ట్రస్ట్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా అదే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తాయని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

# త్యాగాలకు ప్రతీక మొహరం

**- చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** త్యాగం స్ఫూర్తికి ప్రతీకగా ముస్లింలు చేసుకునే పండుగే మొహరం అని చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. ముస్లింలకు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మొహర్రం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొహర్రం పండుగ త్యాగం, స్ఫూర్తికి ప్రతీక అని పేర్కొన్నారు. విశ్వాసం, నమ్మకం కోసం మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవడమే మొహర్రం ప్రత్యేకత అని వివరించారు. మానవ జాతిలో త్యాగం ఎంతో గొప్పదని, మంచితనం, త్యాగాన్ని గుర్తు చేసుకోవడమే ఈ వేడుకకు నిజమైన అర్థమని అన్నారు. ఇస్లాంలో ముఖ్యమైన మానవతావాదాన్ని ప్రతిబింబించే మొహరం స్ఫూర్తిని అనుకరిద్దామని ఎమ్మెల్యే అన్నారు. త్యాగం, శాంతి, న్యాయం వంటి ఆదర్శాలు మనలో ఎప్పటికీ స్ఫూర్తి నింపుతాయని తెలిపారు.అదే స్ఫూర్తితో దగాపడ్డ ఆంధ్ర రాష్ట్రానికి తిరిగి మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారని ఆంధ్ర రాష్ట్రం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ నేతృత్వంలో మళ్లీ అభివృద్ధి పథంలో నడుస్తుంది అని తెలియజేశారు.

# బంగారమ్మకు చందనాభిషేకం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి చందనంతో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం, చందనం పసుపుతో అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమా ర్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించు కున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పెటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రియల్ ఎస్టేట్ పేరుతో మణికంఠరెడ్డి రూ.కోట్ల దోపిడీ

**- చర్యలు తీసుకొని తమ సొమ్మును ఇప్పించండి**

**- మీడియా ముందు బాధితుల వేడుకోలు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** రియల్ ఎస్టేట్ పేరుతో కోట్లరూపాయలు వసూలు చేసి దగా చేసిన మణికంఠరెడ్డిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని తాము మోసపోయిన సొమ్మును ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితులు బి.సాయికృష్ణ, శ్రీకాంత్, పెంచలయ్య, యశోద మాట్లాడుతూ తాము మోసపోయిన తీరును వెల్లడిస్తూ వాపోయారు. గాజులమండ్యం గ్రామంకు చెందిన మల్లం మనికంఠరెడ్డి ప్రస్తుతం వరదరాజనగర్ లో నివాసముంటున్నారని తెలిపారు. 2005లో శిశక్తి కల్యాణ మండపం యజమాని జేపి జ్ఞానైజైన్ కుమార్తెను. వివాహం చేసుకున్నారని పేర్కొన్నారు. కరోనా కారణంగా 2021లో జేపీజ్ఞాన్ మృతి చెందారని తెలిపారు. అయితే మణికంఠరెడ్డి తన మామ మరణాన్ని అదునుగా చేసుకొని తమకు తెలిసిన వారు, స్నేహితులు, తమ గ్రామానికి చెందిన వారి రియల్ ఎస్టేట్ పేరు కోట్లరూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. తాము కూడ 25,10,15 లక్షలు చొప్పున అతన్ని నమ్మి డబ్బులు ఇవ్వడం జరిగిందన్నారు. కాలం గడుస్తున్నా అతను డబ్బులు ఇవ్వకపోవడంతో ప్రశ్నిస్తే అతని మామ ఆస్తులు చూపుతూ ఆస్తులు అమ్మి డబ్బులు ఇస్తానని. నమ్మిస్తూ మూడేళ్లుగా కాలం వెల్లబుచ్చారని తెలిపారు. తమ డబ్బులు తమకు ఇవ్వాలని ప్రస్తుతం అడిగితే తమను బెదిరిస్తూ దూషిస్తున్నాడన్నారు. పోలీసు అధికారులు తమ సమస్యల పట్ల స్పందించి సొమ్ములు తీసుకొని మోసం చేస్తున్న అతనిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# తిరుమల పాదయాత్రకు తెలుగు తమ్ముళ్లు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం మండలంలోని తెలుగు తమ్ముళ్లు తిరుమల పాదయాత్రను ప్రారంభించారు. మండలంలోని కొత్తూరు పార్టీ కార్యాలయం నందు మంగళవారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమలకు పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అత్యధిక మెజారిటీతో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అలాగే సూళ్లూరుపేట నియోజకవర్గంలో తొలి మహిళ ఎమ్మెల్యేగా డాక్టర్ నెలవిజయశ్రీ గెలిచిన సందర్భంగా ఈ ప్రాదయాత్ర చేస్తున్నామని వారు తెలిపారు. గతంలో వీరిద్దరూ గెలవాలని స్వామి వారిని మొక్కుకున్నామని మెక్కుకున్న మెక్కులను చెల్లించడానికి తిరుమలకు బయలుదేరడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వట్టికుండల శేఖర్ నాయుడు, దామెర ప్రసాద్ నాయుడు, పసుపులేటి రవి కుమార్,సిద్దలయ్య నాయుడు, ఉదయ్ నాయుడు, మార బత్తిన గురవయ్య, రాపూరు పరుశురాం, మేకపిల్ల రవి పాల్గొన్నారు.



# మతసామరస్యానికి ప్రతీక పీర్ల పండగ : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నవాబ్‌పేట, గాలివీధుల్లో మోహరం వేడుకలు జరిగాయి. మంగళవారం రాత్రి మొదట నవాబ్ పేటలో జరిగిన మోహరం వేడుకల్లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. టిడిపి క్లస్టర్ ఇన్చార్జీ పులుగోరు మురళీకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. నవాబ్ పేట నుంచి పెద్దపీర్ల చావిడి వద్ద వరకు ఊరేగింపుగా ఎమ్మెల్యేను తీసుకెళ్ళారు. పీర్లకు మసీదు పెద్దలు పూజలు నిర్వహించి ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. అనంతరం గాలివీధిలో జరిగిన వేడుకల్లోనూ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పాలన కోసం మహ్మద్ ప్రవక్త మనవళ్ళు ప్రాణత్యాగానికి ప్రతీకగా ఏటా పీర్ల పండగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. పీర్ల పండగలో ముస్లింలతోపాటు హిందువులు పాల్గొని ఐక్యంగా నిర్వహిస్తూ మతసామరస్యాని పాటించే ఏకైక వేదిక పీర్ల పండగని ఆయన తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనారిటీ నాయకులు మహబూబ్ బాషా, మహేష్ యాదవ్, ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్, దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డి, దొడ్డారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, చింతా భరణి యాదవ్, నసరుద్దీన్, అర్షద్, షాజహాన్, అక్బర్, ముబారక్, నూరిల్లా, నిజాముద్దీన్, రెహ్మాన్, అబ్దుల్ రవూఫ్ పాల్గొన్నారు.



# త్యాగానికి ప్రతీక మొహరం

## - ముస్లింలకు మొహరం శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ దగ్గుమళ్ళ



**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** త్యాగానికి ప్రతీక మొహరం పండుగ అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. నేడు మొహరం పర్వదినం నేపథ్యంలో ప్రసాద రావు మహమ్మదీయ సోదరులకు మొహరం పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మొహర్రం పండుగ త్యాగం, స్ఫూర్తికి ప్రతీక అని పేర్కొన్నారు. విశ్వాసం, నమ్మకం కోసం మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవడమే మొహర్రం ప్రత్యేకత అని వివరించారు. మానవ జాతిలో త్యాగం ఎంతో గొప్పదని, మంచితనం, త్యాగాన్ని గుర్తు చేసుకోవడమే ఈ వేడుకకు నిజమైన అర్థమని అన్నారు. ఇస్లాంలో ముఖ్యమైన మానవతావాదాన్ని ప్రతిబింబించే మొహర్రం స్ఫూర్తిని అనుకరిద్దామని సూచించారు. త్యాగం, శాంతి, న్యాయం వంటి ఆదర్శాలు మనలో ఎప్పటికీ స్ఫూర్తి నింపుతాయని తెలిపారు. అదే స్ఫూర్తితో దగాపడ్డ ఆంధ్ర రాష్ట్రానికి తిరిగి మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారని, ఆంధ్ర రాష్ట్రం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ నేతృత్వంలో మళ్లీ అభివృద్ధి పథంలో నడుస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## - అడిషనల్ ఎస్పీ ఎస్ఈబీ ఏ.వి.సుబ్బరాజు



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలను నిరోధించడానికి చట్టాలపై అవగాహన అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ ఎస్పీ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో తెలిపారు. చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఆదేశాల మేరకు మంగళవారం అడిషనల్ ఎస్పీ స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో ఏ.వి.సుబ్బరాజు నగరంలోని సావిత్రమ్మ మహిళా డిగ్రీ కాలేజీలో మహిళలపై అన్యాయాలు, నివారణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బముగా అడిషనల్ ఎస్పీ మాటాడుతూ మహిళా విద్యార్థులకు చట్టాల గురించి తెలియజేయడం, వారి హక్కులను రక్షించుకోవడం, సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలను తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ప్రతి ఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలి. ప్రధానంగా ప్రస్తావించబడిన చట్టాలు ఐ టి పి ఏ 1956, పోస్కో 2012 పోష్ ఆక్ట్ 2013ల గురించి క్షుణ్ణంగా వివరించారు. మహిళలకు రక్షణ చర్యలలో బాగంగా పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని ఏదైనా ఫిర్యాదు అందిన వెంటనే పోలీసు శాఖ ఎంత సత్వరంగా స్పందిస్తుందో వివరించారు. భారత రాజ్యాంగంలో మహిళలకు కల్పించిన హక్కులు, మహిళల రక్షణ కోసం అమలులో ఉన్న చట్టాలు మరియు వాటిని సమర్థవంతంగా ఉపయోగించుకునే విధానాలు గురించి అవగాహన పెంపొందించడానికి ప్రత్యేకంగా మాట్లాడారు. మహిళలపై అఘాయిత్యాలు అనేవి లైంగిక వేధింపులు, గృహ హింస, లైంగిక దాడి, అసభ్యకర ప్రవర్తన వంటి అనేక రూపాలలో ఉండవచ్చు అని వివరించారు. ఈ అఘాయిత్యాలను నిరోధించడానికి భారత ప్రభుత్వంచే అమలు చేయబడుతున్న పాక్షిక చట్టాల గురించి వివరించారు. ముఖ్యంగా, 2013 నాటి క్రిమినల్ లా సవరణ చట్టం, 2005 నాటి గృహ హింస నిరోధక చట్టం, 2012 నాటి పాక్సో చట్టం వంటి వివిధ చట్టాల గురించి విశ్లేషించారు. ప్రతి మహిళా తన హక్కులను తెలుసుకొని, అన్యాయాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ప్రోత్సహించారు. మహిళల రక్షణ కోసం ఈ చట్టాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటిని సమర్థవంతంగా ఉపయోగించడానికి ప్రతి ఒక్కరూ ఆచరణలోకి తీసుకురావాలని ప్రతిజ్ఞ చేశారు.

# గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్ : జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు

## 2 3 సార్లు గంజాయి కేసులో పట్టుబడితే పీడీ యాక్ట్ నమోదు

**తిరుపతి బ్యూరో మేజర్‌న్యూస్ :** గంజాయి తరలిస్తూ ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. మంగళవారం ఎస్పీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ అనకాపల్లి నుంచి చెన్నైకి గంజాయి తరలిస్తూ ఉండగా గూడూరు రైల్వే పార్సెల్ ఆఫీస్ వద్ద గూడూరు వన్ టౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందని తెలియజేశారు. వీటి విలువ 1,17,000 ఉంటుందని వివరించారు. ఈ గంజాయి అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు





చేయడం జరిగిందని తెలిపారు వారిలో తమిళనాడు రాష్ట్రం అంబత్తూరు రైల్వే స్టేషన్ సమీపంలో కాపురం ఉంటున్నసెల్వం గోకుల్ స్లో సెల్వం 23 సంవత్సరాలు, అదే అడ్రస్ కి చెందిన సర్వం సి యో 22 సంవత్సరాలు, తమిళనాడు రాష్ట్రానికి చెందిన శివ పరార్ లో ఉన్నారన్నారు నేరస్తులను అరెస్టు చేయడంలో సహకరించిన రేణిగుంట రూరల్ సీఐ సుబ్బరాయుడు స్పెషల్ పార్టీ సిబ్బంది నేరస్తులను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన ఎస్డిపిఓ సూర్యనారాయణ రెడ్డి, గూడూరు ఇన్స్పెక్టర్ పాపారావు, గంజాయిని సాధన పరుచుకుని అదేవిధంగా సెల్ఫోన్లో కూడా స్వాధీనం చేసుకున్నారన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎక్కడైనా జిల్లాలో గంజాయి అక్రమంగా తరలిస్తూ ఉంటే పోలీస్ వాట్సప్ నెంబర్ 809999 99977 నెంబర్కు సమాచారం అందించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో శాంతి భద్రతల విభాగం అదనపు ఎస్పీ. కులశేఖర్, జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్. వెంకట్రావు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన సేవలందించాలి : కలెక్టర్ సుమిత్ కుమార్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. పెద్దపంజాణి మండలం రాయలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడ టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని వైద్యులకు సూచించారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గ్రామాల్లో పర్యటించి జ్వరాలతో బాధపడుతున్న వారి వివరాలు సేకరించి వారికి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ సర్పంచులతో సమన్వయమై మంచినీటి ట్యాంకుల క్లోరినేషన్, పారిశుధ్య చర్య లు వేగవంతం చేయాలని వైద్యాధికారులకు, పంచాయతీ కార్య దర్శులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో వైద్యాధికారి నందిని, ఎంపీహెచ్ ఎస్ రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి గణపతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా గోవిందుడి జ్యేష్ఠాభిషేకం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు జరుగనున్న జ్యేష్ఠాభిషేకం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రతి ఆషాఢ మాసంలో తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామివారికి జ్యేష్ఠాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి కైంకర్యాలు నిర్వహించారు. శతకలశస్నపనం, మహాశాంతి హోమం చేపట్టారు. ఆలయంలోని కల్యాణమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం స్వామివారి కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## స్వామివారి పుష్కరిణిలో పారిశుద్ధ్యం పనులు



కార్వేటినగరం, మేజర్‌న్యూస్: కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్కంద పుష్కరణలో పుష్కరిణిలో చెత్తాచెదారం చేరిపోవడంతో చేరిపోవడంతో పలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో టీడీపీ అధికార స్పందించి పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ స్వామివారి పుష్కరణలో చెత్తాచెదారం వేయకూడదని శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పుష్కరినికొచ్చేవారు వాటర్ బాటిల్ తీసుకొని రావద్దన్నారు. అలా తీసుకుని వచ్చిన బయట చెత్త కుండీలో భక్తులకు సూచించారు.

# సభ్యత్వ నమోదులో తిరుపతిని ప్రథమ స్థానం చేస్తాం : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ సభ్యత్వ నమోదులో తిరుపతిని రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా నిలపాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. సభ్యత్వ నమోదలో స్నేహితులు, బంధువలను పక్కన పెట్టి నిజమైన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జనసేన పార్టీ సభ్యత్వం గురవారం నుంచి ప్రారంభమై ఈనెల 28వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో సన్నాహక సమావేశం మంగళవారం సాయంత్రం ఓ ప్రైవేట్ హొటల్ లో జరిగింది. జనసేన పార్టీ ఆవిర్భావం తరువాత నాలుగో దపా జరుగుతున్న సభ్యత్వ నమోదులో మహిళలకు నాయకత్వంలో భాగస్వామ్యం కల్పించాలని ఆయన నాయకులకు సూచించారు. డివిజన్ కు ఒక నాయకుడుతోపాటు నాయకురాలుకు సభ్యత్వ నమోదు బాధ్యతలు ఇవ్వాలని కోరారు. ఐదు డివిజన్లకు ఒక నాయ కుడిని ఇన్ చార్జీగా నియమించాలని చెబుతూ యాభై డివిజన్లలో నాయకత్వ బలోపేతంకు తోడు జనసైనికులు ఎదిగేలా చూడాలని ఆయన సూచించారు. ఏ పార్టీకి తీసిపోని రీతిలో తిరుపతిలో జనసేన సభ్యత్వం చేర్పించి ఏ ఎన్నికలోనైనా జనసేన జెండా ఎగురవేసేలా నాయకత్వాన్ని తీర్చిదిద్దేందుకు అందురూ సహకరించాలని ఆయన కోరారు. నాయకుల మధ్య చిన్న చిన్న మనస్పర్థలు ఉంటే కూర్చిని చర్చించి పరిష్కరించుకోవాలని బహిరంగ చర్చకు అవకాశం కల్పించవద్దని ఆయన సూచించారు. క్రమశిక్షణతో పార్టీకోసం పని చేసేవారిని పవన్ కళ్యాణ్ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పొలకల మల్లిఖార్జున్, కిరణ్ రాయల్, రాజారెడ్డి, వెంకటేశ్వర రావు, హరి శంకర్, మునస్వామి, జనసేన పార్టీ వివిధ వార్డులు ఇన్చార్జిలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మొహరం త్యాగాలకు పత్రీక...



**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్ :** మొహరం త్యాగాలకు ప్రతీకగా జరుపుకుంటారని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పేరసాని పల్లి పంచాయతీ, మహ్మద్ పుర్ (తురకపల్లి)లో ముస్లింలు నిర్వహించిన మొహరం వేడుకలలో సోమవారం రాత్రి ఎమ్మెల్యే నాని పాల్లన్నరు. ఎమ్మెల్యేకి గ్రామస్తులు ముస్లింల సంప్రదాయంలో శాలువా కప్పి, టోపి ధరింప జేసీ ఘనంగా స్వాగతం పలికారు.

## గొట్టిప్రోలు ఎంపీటీసీ పల్లమాల రామిరెడ్డి సోదరుడు మృతి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండలంలోని గొట్టిప్రోలు ఎంపీటీసీ పల్లమాల రామిరెడ్డి సోదరుడు పల్లమాల చంద్రశేఖర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం తెల్లవారుజామున ఒంటిగంటకు కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న పలువురు నాయకులు, అధికారులు, శ్రేయోభిలాషులు వారి నివాసానికి చేరుకుని చంద్రశేఖర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. పల్లమాల చంద్రశేఖర్ రెడ్డి అంత్యక్రియలు మంగళవారం సాయంత్రం 5 గంటలకు జరుగుతుందని ఆయన కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## శ్రీకాళహస్తి రోటరీ క్లబ్ సభ్యుల దాతృత్వం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని భరద్వాజ తీర్థంలో భరద్వాజ సదన్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు శ్రీకాళహస్తి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శైలజ ఆధ్వర్యంలో దుప్పట్లు, పండ్లు, వారికి కావలసిన మెడిసిన్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి శ్రీకాళహస్తి సీనియర్ నాయకురాలు కండ్రిగ పాల్గొని వృద్ధులకు ,దుప్పట్లు, పండ్లు, మెడిసిన్ వారికి అందజేశారు, ఈ సందర్భంగా కండ్రిగ ఉమా, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శైలజ, మాట్లాడుతూ రానున్న శీతాకాలం దృష్ట్యా వృద్ధులకు శీతల గాలుల నుంచి చలి ఎక్కువగా వీస్తుండడంతో వారికి దుప్పట్లు అవసరపడతాయని శ్రీకాళహస్తిలోని భరద్వాజ సదన్ లో ఉన్న అనాధ ఆశ్రమంలో ఉంటున్న బ్రాహ్మణుల వృద్ధులకు దుప్పట్లు ,పండ్లు, జాకెట్ గుడ్డలు ,మెడిసిన్ అందజేశామని, రోటరీ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటుందని, సేవే లక్ష్యంగా రోటరీ క్లబ్ ముందుకు నడుస్తుందని, ఇక తమా సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిరసన నిరంతరంగా చేస్తుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కండ్రిగ ఉమా, ప్రమీలమ్మ శైలజ, డాక్టర్ వెంకటరమణ, చీరాల సిల్క్ హౌస్ నాగేశ్వరరావు, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## 1998 ఎంటీఎస్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

### - నోబుల్ టీచర్స్ అసోసియేషన్ కు విన్నపం



**పలమనేరు మేజర్‌న్యూస్:** 1998 ఎం.టీ.ఏస్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, గౌరవాధ్యక్షులు జయప్రకాష్ నాయుడు,రామయ్య,రెడ్డి రమేష్ బాబులు పలమనేరుకు మంగళ వారం విచ్చేసిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో 1998 ఎంటీఎస్ టీచర్లు మాట్లాడుతూ గత సంవత్సరం ఏప్రిల్ నెలలో తమని కాంట్రాక్టు టీచర్స్ గా విధులలో ప్రభుత్వం తీసుకొన్నదన్నారు. అయితే మా ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరముగా వుండడంతో చాలా మంది ఈ పాటికే తక్కువ సమయంలో రిటైర్ అయ్యారని ఆవేదన చెందారు. ఇంకనూ ఈ విద్యా సంవత్సరంలో అనేక మంది రిటైర్మెంట్ అవుతున్నారన్నారు. కనుక తమకు పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలుగా పెంచడంతో పాటు 12 నెలలు జీతం, రేగులర్ సర్వీసు కల్పించాలని కోరారు. ఈ విషయమై జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు స్పందిస్తూ....తప్పక మీ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1998 ఏంటిఎస్ ప్రతినిధులు ఏ.ఆర్.కుమార్, రోషన్ ఆలీ ఖాన్, సదాశివ వడయార్,సూర్య ప్రకాశ్, రమేష్, గిరిధర్ మూర్తి,వెంకటమునిలతో పాటు మునిసిపల్ కౌన్సిలర్ బిఆర్సి కుమార్, టీఎన్ఎస్ఎఫ్ నియోజక వర్గ అధ్యక్షులు మురళీ, జిల్లా రైతు నాయకులు ఉమాపతి నాయుడు, స్థానిక లైబ్రేరియన్ హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ క్వారిపై చర్యలు తీసుకోండి



**కుప్పం, మేజర్ న్యూస్:** శాంతిపురం మండలం సి బండపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల సమీపంలో నిర్వహిస్తున్న అక్రమ క్వారీపై చర్యలు తీసుకోవాలని బిజెపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తులసీ నాథ్ మంగళవారం కుప్పం ఆర్డీవో శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. పాఠశాలలో సుమారు 250 మంది విద్యార్థులు చదువుకుంటుండగా నాడు నేడు పథకం ద్వారా గత ప్రభుత్వం పాఠశాలను అభివృద్ధి చేశారు. అయితే పాఠశాలకు కేవలం 500 మీటర్ల దూరంలో వైసీపీకి చెందిన ఓ నేత క్వారీ నిర్వహిస్తున్నారని దీనిపై ఇప్పటికే పాఠశాల పేరెంట్స్ కమిటీ ఫిర్యాదు చేసిందన్నారు. పాఠశాల సమీపంలో సర్వే నెంబర్ 258, 59లో నిర్వహిస్తున్న క్వారీపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కి ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే తహసిల్దార్‌ను పంపించి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# రేపు మార్కెట్లు, పార్కింగ్ స్థలాలకు బహిరంగ వేలం

### - నగర మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితిసింగ్

**తిరుపతి నగరపాలక, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని మార్కెట్లకు, పార్కింగ్ స్థలాలకు 18 వ తేదీ ఉదయం 11.00 గంటలకు బహిరంగ వేలము నిర్వహించబడునని, సీల్డ్ టెండర్ల ద్వారా పాల్గొనని వారు కూడా నేరుగా బహిరంగ వేలంలో పాల్గొనవచ్చునని నగరపాలక సంస్థ మేయరు, కమిషనర్ తెలియజేశారు. బహిరంగ వేలములో డిపాజిట్ చెల్లించి నిబంధనల మేరకు అర్హులైన అందరూ పాల్గొనవచ్చునని అని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితిసింగ్ తెలియజేశారు. ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ సముదాయం, రామచంద్ర గుంటకట్ట కూరగాయల మార్కెట్, జంతు వధశాల, పార్కింగ్ స్థలాలకు మార్చి 31, 2025 వరకు రుసుం వసూలు చేసుకొనుట కొరకు సీల్డ్ టెండర్, బహిరంగ వేలము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు నగరపాలక సంస్థ ఉప కమిషనర్‌ని సంప్రదించాలని మేయర్, కమిషనర్ తెలిపారు. నిబంధనల ప్రకారం జరుగు బహిరంగ వేలంకు గురువారం ఉదయం 10 గంటలకు హాజరు కాగలరని తెలియజేశారు.

# జ్వరాలపట్ల అప్రమత్తత అవసరం : సర్పంచ్ రమేష్ బాబు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** జ్వరాలపై పంచాయతీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోగిలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ రమేష్ బాబు అన్నారు. మండలంలోని బసవరాజుకండ్రిగలో ఇటీవల భావన అనే చిన్నారికి డెంగ్యూ జ్వరం రావడంతో వైద్యాధికారులు మంగళవారం గ్రామాల్లో పర్యటించారు. పారిశుద్ధ్య చర్యలు, మంచినీటి ట్యాంకుల శుభ్రత ఎప్పటికప్పుడు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి చేపట్టారు.



బసవరాజుకండ్రిగ గ్రామంలో కొంతమంది జ్వరాలతో బాధపడుతున్న నేపథ్యంలో రాయలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నందిని పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్త నమూనాలు సేకరించి మందులు పంపిణీ చేశారు. రక్తపోటు, మధుమేహం పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించారు. ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి జ్వరాలతో బాధపడుతున్న వారి వివరాలు సేకరించి వైద్య శిబిరం ద్వారా వారికి వైద్య చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా మంచినీటి ట్యాంకు లోని నీటిని పరీక్ష చేయడానికి శాంపిల్స్ సేకరించారు. బసవరాజుకండ్రిగలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించినందుకు సర్పంచ్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ హేమలత, పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్, ఎంఆర్సీ సుధాకర్, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ వనజ, పీహెచ్ఎన్ శమంతకమణి, ఎంపీహెచ్ఓ శ్రీనివాసులు, ఎంపీహెచ్ ఎస్ రాధాకృష్ణ, ఎంఎల్ హెచ్ పీలు వరలక్ష్మి, ఏఎన్ఎం సుజాత, అంగన్వాడీ కార్యకర్త సునీత, ఆశా కార్యకర్తలు లలిత, నాగేశ్వరి, బాగవతి, సుబ్బమ్మ, జ్యోతమ్మ, భారతి పాల్గొన్నారు.

## వైభవంగా ద్రౌపతి కళ్యాణోత్సవం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో తిరునాళ్లు సందర్భంగా మంగళవారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి పుష్కరి నుంచి తీర్థం తీసుకొని అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ద్రౌపతి అమ్మవారు పురవీధుల్లో ఊరేగారు, మహిళలు కర్పూర హారతులు ఇచ్చి అమ్మవారి వడి బాలు సమర్పించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రెడ్డమ్మ భాగవతాధారిని వారిచే ద్రౌపతి కళ్యాణ్ ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి ఆలయంలో అమ్మవారికి అంగరంగ వైభవంగా వేద పండితులు మంత్రోచ్ఛారణ, మంగళ వాయిద్యాలు మధ్య వైభవంగా కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు భక్తులందరికీ రెడ్డి కులస్తులు అన్నదాన కార్యక్రమం తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి వీధి నాటకం వెంకటేశ్వర నాటక కళామండలి కిరణ్ కుమార్ బృందం చేత ద్రౌపతి కళ్యాణం వీధి నాటకం నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరికుమార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## బిఎల్ఓలకు ఎన్నికల భత్యం చెల్లించాలి

### - ఏపీఎన్జీజీఓ సంఘం వినతి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** పలమనేరు నియోజక వర్గంలో ఓటర్ల జాబితా తయారీ కోసం కీలక విధులు నిర్వహించిన బూత్ లెవల్ అధికారులకు గత రెండు సంవత్సరాలుగా ఎన్నికల భత్యం చెల్లించలేదని ఎన్నికల విధులు నిర్వహించిన భత్యం కూడా ఇప్పటికీ 3 నెలలు కావస్తున్నా చెల్లించనందువల్ల ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను పలమనేరు రెవిన్యూ డివిజనల్ అధికారి మనోజ్ రెడ్డికి పలమనేరు ఏపీఎన్జీజీఓ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షుడు కె.ఆనందబాబు మాట్లాడుతూ బూత్ లెవల్ అధికారులు, ఏఎన్ఎం, ఆశా ఉద్యోగులు, ఎన్నికల విధుల్లో పాల్గొన్న వివిధ శాఖల వివిధ హోదాల సిబ్బందికి చెల్లించాల్సిన ఎన్నికల భత్యాలను వెంటనే చెల్లించాలని ఆర్డీఓను కోరినట్లు తెలిపారు. మిగతా నియోజక వర్గాలలో ఈ వర్గాల ఉద్యోగులకు ఎన్నికల బత్యాలను ఇప్పటికే చెల్లించిన అంశాన్ని కూడా ప్రస్తావించారు. ఎన్నికల నిధుల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు, విడుదలైన వెంటనే మంజూరు చేయనున్నట్లు ఆర్డీఓ ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీజీవో సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరి, జిల్లా అధ్యక్షుడు రమణ, గంగవరం అధ్యక్షుడు దామోదర్ నాయుడు, వి.కోట అధ్యక్షుడు వెంకటాచలపతి నాయక్, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా



**గూడూరు, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉన్నకార్యకర్తలకు ప్రమాద బీమా 5 లక్షల రూపాయలు వస్తుందని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు తెలిపారు. గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 18 వ తేది నుంచి 28 వ తేది వరకు జరుగుతుందని తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి కష్టపడిన కార్యకర్తలకు, వారి కుటుంబాలకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ నాల్గవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయించారన్నారు. ఈ కార్యక్రమాన్ని నాయకులు ఒక యజ్ఞం లా భావించి గ్రామ స్థాయిలో తీసుకువెళ్లాలని కోరారు. అనంతరం పీఓసీ కె మోహన్ మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు 5 లక్షల ప్రమాద జీవిత భీమా, 50 వేల రూపాయలు ప్రమాద భీమాసౌకర్యం లభిస్తుందని తెలిపారు. గూడూరు నియోజకవర్గ పరిధిలోని జనసేన నాయకులు, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు, అభిమానులు క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు కుందర్తి నాగార్జున, వంశీ, మండలాల అధ్యక్షులు, నాయకులు దామవరపు బాల సుబ్రమణ్యం, రౌతు శివకుమార్, గోను క్రాంతి కుమార్,అక్బర్, సోమిసెట్టి మనోజ్, సుమన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు అవగాహన సదస్సు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఆర్టీసి డిపోకు అశోక్ లైలాండ్ కంపెనీ తరపున సర్వీసు ఇంజినీర్ కె.మురళీకృష్ణ మంగళవారం విచ్చేశారు. ఈ సందర్భంగా అశోక్ లైలాండ్ బిల, ఎస్ బస్సులలో వచ్చిన అత్యాధునిక సాంకేతిక మార్పుల గురించి డ్రైవింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి,కెఎంపిఎల్ పెంచడానికి తగు సూచనలు ఇస్తూ డ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుప్పం డిపో మేనేజర్ ఎం.సి. పెంచలయ్య , ఎంఎఫ్, యూనియన్ నాయకులు బలరాం మూర్తి, వేలు, మునెప్ప, 29 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** మండల చిత్తూరు సహకార కేంద్ర బ్యాంక్‌లో ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత ద్వారా మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలకు సహకార కేంద్ర బ్యాంక్ లో బంగారు రుణాల పై ,వ్యవసాయ రుణాల పై తక్కువ వడ్డీలు ,ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమాయోజన సురక్ష క్షేమ యోజన ,అటల్ పెన్షన్ ,డిజిటల్ లావాదేవీల, మరియు సైబర్ క్రైమ్ మోసల్ గురించి ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ వారి కళాజాత మేజిక్ షో , పాటల ద్వారా , మాటల ద్వారా ప్రజలకి అర్థం అయ్యే రీతిలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ రాదారాణి , సిఈఓ చంద్రశేఖర్, హెడ్ ఆఫీస్ అధికారులు గిరి వాణి, రోహిత్, అక్రమ్ బాషా, గ్రామ ప్రజలు, బ్యాంకు సిబ్బంది, కళాజాత బృందం సభ్యులు మేజీసియన్ విజయ్, డప్పు చిరంజీవి , వెంకటేష్ పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు ఆర్డీఓ పరామర్శ



**గూడూరు, మేజర్‌న్యూస్:** నాయుడుపేట గురుకులంలో కలుషిత ఆహారం తిని ఆసుపత్రి పాలైన విద్యార్థులను ఆర్డీఓ కిరణ్‌కుమార్ పరామర్శించారు. ఆదివారం రాత్రి జరిగిన సంఘటనలో 112 మంది విద్యార్థులు ఆసపత్రి పాలు కావడం తెల్సిందే. ఇప్పటికీ కొందరు విద్యార్థులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం ఉదయం ఆసుపత్రికి వచ్చిన ఆయన విద్యర్థుల పరిస్థితిని అక్కడ వైద్యసిబ్బందిని అడిగి తెల్సుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అవసరమైతే మెరుగైన చికిత్సకు ఇతర ఆసుపత్రికి తరలించాలన్నారు. ఆయనకు గూడూరు ప్రాంతీయ వైద్యశాల సూపరెంటెండెంట్, ఇతర వైద్య సిబ్బంది వివరాలు తెలియచేశారు.

## వృద్ధాశ్రమమంలో అన్నదానం



గూడూరురూరల్, మేజర్‌న్యూస్ : శ్రీ కృష్ణ సేవా సమితి దాతృత్వంతో గుడూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయి రాం వసతి గృహం లోని నిరాశ్రయలకు అన్నదానం నిర్వహించారు. మంగళవారం శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతృప్తి ఇస్తుదన్నారు. అందరి సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని మయూరి శ్యామ్ యాదవ్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సతీమణి మహేశ్వరి, కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు.

# వాహనదారులు తగిన జాగ్రత్తలతో వాహనాలు నడపాలి

**- మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు**
**- శ్రీకాళహస్తి మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ దామోదర నాయుడు**




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వాహనదారులు తగు జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలు నడపాలంటూ శ్రీకాళహస్తి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ దామోదరనాయుడు మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే వ్యక్తులు మద్యం సేవించి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని తెలిపారు. నిర్లక్ష్యం కారణంగానే ఎంతో మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాగ్రత్తలు పాటిస్తే సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని తెలిపారు, ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, ఆ హెల్మెట్ కూడా సరైన పద్ధతులో ధరించాలని, లేనిపక్షంలో ఎక్కడైనా ప్రమాదం జరిగితే హెల్మెట్ పక్కకు పడిపోతుందని, తద్వారా ప్రాణ రక్షణ ఉండదని, కాబట్టి హెల్మెట్ ద్విచక్ర వాహనదారులు సరైన పద్ధతులలో హెల్మెట్ ధరించాలని కోరారు, కారు నడిపే వ్యక్తులు అందులో ప్రయాణించే ప్రయాణికులు సీట్ బెల్టు ధరించి ప్రయాణించాలని ప్రమాదవశాత్తు ఏమైనా ప్రమాదం జరిగితే, వెంటనే ఆ కారులో ఉన్న గ్యాస్ బ్యాగులు రిలీజ్ చెయ్ ప్రమాదాన్ని అరికడతాయని, కాబట్టి తప్పనిసరిగా కారు నడిపేవారు అందులో ప్రయాణించేవారు సీటు బెల్టు ధరించవలసిందిగా కోరారు, ఆటో డ్రైవర్లు ఎక్కడపడితే అక్కడ ఆటో ఆపడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడతాయని, వెనుక వచ్చే వాహనాలు గుద్దుకోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని, కాబట్టి ఆటో నడిపే డ్రైవర్లు తామ ఆటో ఆపేటప్పుడు రోడ్డు పక్కన ఆపి ప్రయాణికులు ఎక్కించుకోవలసిందిగా, అదేవిధంగా మలుపులు తిరిగేటప్పుడు తగు జాగ్రత్త తీసుకొని మలుపులు తిప్పితే ఎటువంటి ప్రమాదాలు జరగని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడిపితే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని, కాబట్టి ప్రతి ఒక్క వాహనదారులు తగు జాగ్రత్తతో వారి వాహనాలు నడిపి సురక్షితంగావారి గమ్యాన్ని చేరాలని కోరారు.

# పిహెచ్‌పిలు ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలి

**- డాక్టర్ ఎం.సాయిశరత్ రెడ్డి**

**గూడూరురూరల్, మేజర్‌న్యూస్:** ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు తాత్కాలిక ఉపశమనం కలిగించే దిశగా అందించే ముందస్తు సపర్యలను ప్రథమ చికిత్స అంటారని ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ ఎం సాయిశరత్ రెడ్డి తెలిపారు. మంగళవారం, గూడూరులోని డా సి.ఆర్.రెడ్డి ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ సమావేశ మందిరము నందు సాయిప్రియ హాస్పిటల్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, గూడూరు-నాయుడుపేట డివిజన్స్ సభ్యులకు అత్యవసర వైద్య విధానాలు, చర్మవ్యాధులపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సాయి శరత్ రెడ్డి మాట్లాడుతూ ప్రథమ చికిత్స ద్వారా ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులు ఉపశమనం పొంది ప్రాణాలను రక్షించే అవకాశం ఉంటుందన్నారు, ప్రథమ చికిత్స యొక్క ఆవశ్యకతపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న పీ.హెచ్.పీ సభ్యులు అవగాహన కలిగి ఉన్నట్లయితే హఠాత్తుగా సంభవించే ప్రమాదాలవల్ల



ప్రజలు గాయపడి అస్వస్థతకు గురైనప్పుడు చికిత్సచేసి దాని తీవ్రను తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. హార్ట్ ఎటాక్, హఠాత్తుగా నీటిలో మునిగిపోయిన వారికి, ప్రమాదవశాత్తు కాలిన గాయాలకు, రోడ్డు యాక్సిడెంట్ లో విరిగిన ఎముకలకు, పాము, తేలుకాటు, పాయిజన్ తదితరాల కేసులకు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం దగ్గర్లోని వైద్యశాలకు పంపించినట్లయితే వారి ప్రాణాలు కాపాడుకోవచ్చునని, ఏఏ పరిస్థితులలో ప్రథమ చికిత్స అవసరమో ఈసందర్భంగా పీ.హెచ్.పీ సభ్యులకు తెలియజేశారు. ప్రముఖ చర్మవ్యాధి వైద్య నిపుణురాలు డాక్టర్ జి. ప్రియాంక రెడ్డి మాట్లాడుతూ చర్మవ్యాధిని డెర్మటాలజికల్ డిజార్డర్ అని పిలుస్తారని. చర్మం, జుట్టు, గోర్లు, శ్లేష్మ పొరలను ప్రభావితం చేసే ఏదైనా పరిస్థితిగా సూచిస్తారని, చర్మవ్యాధులు వివిధ మార్గాలలో అభివృద్ధిని కలిగి ఉంటాయని, ఈవ్యాధులు జన్యుపరంగా, అంటువ్యాధులు, అలర్జీలు, స్వయం ప్రతిరక్షక పత్తి చర్యలు, పర్యావరణ కారకాలు, ఏదైనా ఇతర అంతర్లీన వైద్య పరిస్థితిలో వంటి అనేక కారణాలవల్ల వస్తుంటాయని ఆమె అన్నారు, చర్మవ్యాధులు తేలికపాటి మరియు తాత్కాలిక పరిస్థితుల నుండి దీర్ఘకాలిక, బలహీనపరిచే రుగ్మతల వరకు ఉంటాయన్నారు, ముఖ్యంగా మొటిమలు, తామర, గజ్జి, సోరియాసిస్, బొల్లి, ఫంగల్, బ్యాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్ గురించి ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, డి.శ్రీనివాసులు, గూడూరు - నాయుడుపేట డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు యు.శేఖర్, కే సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యక్షులు చిరమన సాయి మురళి, శంకరమ్మ, ఖలీల్, వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ కళాశాలలు

**- దోపిడీ చేస్తున్న కళాశాలలను గుర్తింపు రద్దు చేయాలి**
**- ఆర్ఐఓకి దళిత విద్యార్థి సేన వినతి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో అధిక ఫీజులు వసూళ్లకు పాల్పడుతూ విద్యార్థులను దోపిడికి గురి చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలను కట్టడి చేస్తూ అలాంటి వాటిని గుర్తించి వాటి గుర్తింపు



రద్దు చేయాలని భారతీయ దళిత విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ యుగంధర్ డిమాండ్ చేశారు. దోపిడీ చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఆర్ఐఓకి వినతి అందజేశారు. ఈ సందర్భంగా కొండ యుగంధర్ మాట్లాడుతూ ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేసే నయ దందా మొదలు పెట్టారని ఆరోపించారు. తమ పిల్లలు ఉన్నత విద్య కోసం తల్లిదండ్రులు ఎంత ఖర్చయినా సరే పర్వాలేదన్న విషయాన్ని గుర్తించి కార్పొరేట్ విద్యాసంస్థలలో తమ పిల్లలను చేర్పుతారన్నారు. దీని అలుసుగా తీసుకొని విద్యార్థుల నుంచి అందిన కాడికి దోచుకుంటున్నారని మండిపడ్డారు. వివిధ రకాల పేర్లతో వసూళ్ల దందాకు తెర లేపారన్నారు. ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి ఫీజులు వసూళ్లు అడ్డుకుంటామన్నారు. అధిక ఫీజుల నియంత్రణ విద్య చట్టాన్ని పగడ్బందీగా అమలు చేసి విద్యార్థుల తల్లిదండ్రుల మానసిక ఒత్తిడిని తగ్గించాలని కోరారు. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు, విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకొని ఫీజులు దోపిడీని నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జన సైన్యం జాతీయ అధ్యక్షుడు సుధాకర్, ప్రభు, పి.మురళి పాల్గొన్నారు.

# చంద్రగిరిని వరించనున్న మహర్ధశ

**అభివృద్ధి వైపు ఎమ్మెల్యే అడుగులు**

**అంతిమ సంస్కారాల కోసం గోవింద దామం పనులకు పచ్చ జెండా**

**చంద్రగిరిలో ఆర్టీసీ డిపోకు స్థలం పరిశీలన, నివేదిక తయారీకి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిని మహర్ధశ వరించనున్నది. చంద్రగిరి అభివృద్ధి పనులు చేపట్టడానికి ఎంఎల్ఏ పులివర్తి నాని వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం స్థానిక నాయకులు, అధికారులతో కలిసి చంద్రగిరి-శ్రీనివాస మంగాపురం రహదారికి నరసింగాపురం సమీపంలో స్వర్ణముఖి గట్టున గోవింద దామం ఏర్పాటు చేయటానికి స్థలం పరిశీలించి, పనుల చేయటానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ తమ కార్యకర్తలు భాస్కర్, బన్ని మృతి చెందిన రోజు అంతిమ సంస్కారాలు నిర్వహించటానికి చోటు చేసుకున్న పరిణామాలు తనను ఎంతగానో బాధించాయని, ఎన్నికలైన వెంటనే గోవింద ధామం ఏర్పాటు చేయాలని ఆ రోజే నిర్ణయించుకున్నట్లు చెప్పారు. గోవింద దామంలో అంతిమ సంస్కారాల అనంతరం నిర్వహించే కార్యక్రమాలకు అవసరమగు ఏర్పాట్లన్ని చేయాడానికి చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. గోవింద దామంలో చక్కటి గార్డెన్ కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేస్తమన్నరు. ఇందులో భాగంగా ఆర్టీసీ డిపోను ఏర్పటు చేయటానికి 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించామని చెప్పారు. సదరు స్థలం యొక్క స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఆర్టీసీ డిపో ఏర్పాటు చేస్తే ఇటు వైపు వెళ్లే బస్సులంతా ఇక్కడనే ఉండటం మూలాన తిరుపతి పట్టణంలో కొంతమేర ట్రాఫిక్ కూడా తగ్గే ఆస్కారం ఉందన్నారు. డిపో ఏర్పాటుకు వెంటనే నివేదికలు తయారు చేయాలని అధికారులను కోరారు. ప్రజా సంక్షేమం ఒక వైపు చూస్తూనే మరొకవైపు చంద్రగిరిని అభివృద్ధి పథంలో నడిపించడానికి తనదైన శైలిలో ఎమ్మెల్యే పులివర్తి నాని వడివడిగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నారు.

# పుష్పపల్లకిపై మలయప్ప స్వామి



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో ఆణివారి ఆస్థానం కన్నుల పండుగగా జరిగింది. శ్రీవారికి పూజలు నివేదనలు పూర్తి అయిన అనంతరం బంగారు వాకిలి గంట మండపం వద్ద శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి, స్వామి వారి సేనాధిపతి విశ్వక్సేనులవారులను వేంచేపు చెసి కొలువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆగమ అనుసరం పట్టువస్త్రాలు వెండిపళ్ళెంలో ఉంచుకొని పెద్ద జీయంగార్ సీరస్సుపై ఊరేగింపుగా తీసుకొచ్చి ఆనంద నిలయంలో సమర్పించారు. మంగళవారం సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామి స్వామి పుష్పపల్లకిపై తిరుమావిధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. గార్డెన్ సిబ్బంది 8 గంటల పాటు ప్రత్యేకంగా తయారు చేసిన పుష్ప పల్లకిపై శ్రీ మలయప్ప స్వామి భక్తులకు అభయం ప్రసాదించారు. అనేక రకాల కట్ ఫ్లవర్స్, దేశీవాలి పుష్పాలతో పుష్పపల్లకిని శోభాయమానంగా తీర్చిదిద్దారు.





# పంచామృతం గిన్నెలు విరాళం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నాయుడుపేటకు చెందిన సురేష్, రమేష్ మంగళవారం స్వామి అమ్మవార్లకు 10 పంచామృతం గిన్నెలను, స్వామివారికి అమ్మవారికి అభిషేకం పాలు తీర్చుటకు రెండు పాలు కాన్లు రెండు బకెట్లు, విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈఓ మూర్తి దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసీ మల్లికార్జున్ ప్రసాద్, పిఆర్ఓ సుబ్రహ్మణ్యం, రవి పాల్గొన్నారు.

# వైభవంగా ఆణివారి ఆస్థానం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో ఆణివారి ఆస్థాన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు టిటిడి అధికారులు. ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీ. అయితే సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు వచ్చింది. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు అయిన ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుండి టీటీడీ వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. టీటీడీ ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి – ఏప్రిల్ నెలలకు మార్చారు. ఈ ఉత్సవం రోజున ఉదయం బంగారువాకిలి ముందు గల ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయదేవేరులతో కూడిన శ్రీ మలయప్పస్వామివారు గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేశారు. మరో పీఠంపై స్వామివారి సర్వసైన్యాధ్యక్షుడైన శ్రీవిష్వక్సేనులవారు దక్షిణాభిముఖంగా వేంచేపు చేశారు. ఈ ఉత్సవమూర్తులతో పాటు ఆనందనిలయంలోని మూలవిరాట్టుకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలునివేదించారు. ఇందులో ప్రధమంగా రూపాయి హారతి ఎంతో విశిష్టమైనది.

తిరుమల పెద్ద జీయ్యర్ స్వామి పెద్ద వెండితట్టలో ఆరు పెద్ద పట్టువస్త్రాలను తలపై పెట్టుకొని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా విచ్చేశారు. వీటిలో నాలుగింటిని మూలమూర్తికి అలంకరించారు. మిగిలిన రెండు వస్త్రాలలో ఒకటి శ్రీ మలయప్పస్వామివారికి, మరొకటి విష్వక్సేనుల వారికి అలంకరించారు. శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు తమ తలకు శ్రీవారి పాద వస్త్రంతో "పరివట్టం"(చిన్న పట్టుగుడ్డ) కట్టుకొని స్వామివారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి 'నిత్యైశ్వర్యోభవ' అని స్వామివారిని ఆశీర్వదించారు. ఆ తరువాత అర్చకులు తిరుమల పెద్ద జీయ్యర్ స్వామివారికి, చిన్న జీయ్యర్ స్వామివారికి, టీటీడీ తరఫున కార్యనిర్వహణాధికారికి 'లచ్చన' అను తాళపు చెవి గుత్తిని వరుస క్రమంలో కుడిచేతికి తగిలించారు. హారతి, చందనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యాదలు చేసిన అనంతరం ఆ తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాల చెంత ఉంచారు. ఆణివార ఆస్థానం సందర్భంగా సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు అత్యంత శోభాయమానంగా అలంకరించిన పుష్పపల్లకీపై తిరుమల పురవీధుల గుండా ఊరేగుతూ భక్తులకు కనువిందు చేస్తారు.




జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## ఇంటిగ్రేట్ హాస్టల్ తనిఖీ చేసిన వైద్యధికారి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్, బాలుర, బాలికల హాస్టల్ను కత్తిరి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు హేమశ్రీ తనిఖీ నిర్వహించిరు. ఈ సందర్భంగా హాస్టల్ హాస్టల్ను సందర్శించి అక్కడ హాస్టల్ వార్డెన్ వాసు, హేమలత పిల్లలు యొక్క స్థితిగతుల గురించి తెలుసుకోవడం జరిగింది. అలాగే పిల్లలకు ఆరోగ్య సూచనలు, హ్యాండ్ వాషింగ్ పద్ధతులు హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరిగింది. అలాగే హాస్టల్‌లో పరిసరాలు ఎలా ఉన్నాయి? బాత్రూమ్స్ శుభ్రంగా ఉన్నాయా లేదా, వంటగది ఎలా ఉన్నది అని ప్రతి రూముని కూడా తనిఖీ చేసి వారికి సూచనలు ఇచ్చారు. ముఖ్యం గా పిల్లలకు పోషకాహార లోపం గురించి తెలియ జేశారు, ఆరోగ్యంగా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు,ఆహార నియమాలు, తెలియజేయడం ఐనది ఈ కార్య క్రమానికి, సూపర్వైజర్ త్యాగు, ఏఎన్ఎం శిరీష ఎంఎల్‌హెచ్‌పి లతా ఆశా కార్యకర్తలు. విద్యార్థిని విద్యార్థులు వార్డెన్లు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో మంగళవారం ఆణి వారి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. ప్రతి సంవత్సరం సౌరమా నం ప్రకారం దక్షిణాయన పుణ్యకా లంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారని చెప్పారు. అయితే సౌరమా నాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు వచ్చిందన్నారు. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు అయిన ఈ ఆణివార ఆస్థానం పర్వదినం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఎస్ ఆర్ పురం మండలం చౌక్కా మడుగు గ్రామానికి చెందిన మురళీధర్ రెడ్డి, సుగుణమ్మ, కుమారుడు కీర్తిశేషులు అశ్విని కుమార్ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా రాస్ వృద్ధాశ్రమం నందు అన్నదానం, పండ్లు, స్వీటు ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి కార్వేటినగరం సర్పంచ్ ధనంజయవర్మ ముక్కురాను పల్లి సర్పంచ్ లోక, పురుషోత్తం రాజు, హమీదు, ప్రేమ్నాద్ రెడ్డి, పట్టాభిరెడ్డి, అతిశయం, చిన్నబరెడ్డి ,సుబ్రహ్మణ్యం, మురళి రెడ్డి, కలుసుకోనడం జరిగినది ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం వృద్ధాశ్రమ నందు జరుపుతామని వృద్ధాశ్రమ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.



# విజిలెన్స్ పోలీసులు సమన్వయంతో పనిచేయాలి

- పిల్లలను అపహరించే వారిపై గట్టి నిఘా పెట్టి కట్టడి చేయాలి
- భక్తులు పోలీసులతో గౌరవంగా మెలగాలి
- సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి
- తిరుమల సబ్ డివిజన్ లో ఎస్పీ ఆకస్మిక తనిఖీలు



**తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్:** టిటిడి విజిలెన్స్, పోలీసులు సమన్వయం పరుచుకుని నేరాలును అరికెడుతూ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు అన్నారు. మంగళవారం తిరుమల సబ్ డివిజన్ లోని వన్ టౌన్, టూ టౌన్, సిసిఎస్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, తిరుమల కంట్రోల్ రూమ్ ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ సిబ్బంది పనితీరును సమీక్షించి, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మరింత కట్టుదిట్టంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. నెలకు ఒకసారి ఎస్డిపిఓ తిరుమల, టీటీడీ విజిలెన్స్ అధికారులతో కలిసి పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, దానికి



అనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నెలకు ఒకసారి చీఫ్ విజిలెన్స్ అధికారితో రెండు నెలలకు ఒకసారి సమీక్ష నిర్వహించి, అధికారులు ఏ స్థాయిలోనైనా లంచాలు తీసుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. తిరుమలలో ఏదైనా చిన్న సంఘటన జరిగితే ప్రపంచ వ్యాప్తంగా తెలుస్తుంది కనుక ప్రతి చిన్న సమస్యను జాగ్రత్తగా చూసి పరిష్కరించాలన్నారు. తిరుమలలో భక్తులకు ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా పటిష్టల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులతో గౌరవంగా వ్యవహరించి జిల్లా పోలీసు ప్రతిష్ట పెంపొందించే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఇన్చార్జ్ అదనపు ఎస్పి విమల కుమారి, తిరుమల డిఎస్పి శ్రీనివాసచారి, సిఐలు విజయకుమార్ వన్ టౌన్, సత్యనారాయణ టూ టౌన్, సిసిఎస్, ట్రాఫిక్ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రిఫార్మ్స్...2024 వర్క్ షాప్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రిఫార్మ్స్... 2024 న్యాక్ ఆధ్వర్యంలో ప్యానల్ డిస్కషన్ ఇన్ బైనరీ అక్రిడేషన్ రీజనల్ కన్సల్టేటివ్ వర్క్ షాప్ ను మంగళవారం బెంగళూరులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తి హాజరై మాట్లాడారు. భారతదేశంలో శిక్షా వ్యవస్థలో చేయవలసిన రిఫార్మ్స్, సంస్కృత భాష ద్వారా భారతీయ సమాజంలో తీసుకురావాల్సిన ఆవిష్కరణ అంశాలను వివరించారు. తద్వారా భారతీయ జ్ఞానాన్ని ప్రతి ఒక్కరికి అందించవచ్చని, సంస్కృతం ద్వారానే భారతదేశ అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. మన దేశ ప్రాచీన భారతీయ సాహిత్యాన్ని అందరూ కూడా తెలుసుకోవాలని, తద్వారా దేశ విద్యా పురోగతి మరింతగా ముందుకు వెళుతుందని వివరించారు.




# పురపాలక సంఘంలో లోపించిన పారిశుద్ధ్యం



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యం ప్రజలు అగచాట్లు పడుతున్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో చెత్త సేకరణ సక్రమంగా లేక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అసలే సీజనల్ వ్యాధులు విజృంబిస్తుంటే పారిశుద్ధ్య పనుల నిర్వహించకుండా అలక్ష్యం చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ప్రధాన వీధుల్లో మాత్రమే చెత్త సేకరణ చేస్తూ ఇతర వీదుల్లో పట్టించు కోవడంల ఏదని సనత్‌నగర్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పురపాలక సంఘం అధికారులు సనత్‌నగర్‌లో పారిశుద్ధ్య పనులు చేయించాలని కోరుతున్నారు.

# పట్టపగలే మోటార్ సైకిల్ చోరీ

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరులో పట్ట పగలే మోటార్ సైకిల్ చోరీకి గురైంది. మంగళవారం మధ్యాహ్నం సంగం థియేటర్ సమీపంలోని ఓ చెప్పుల దుకాణంలోకి మసీదువీధికి చెందిన యూసుఫ్ వెళ్లారు. తన టీవీఎస్50 మోటార్ సైకిల్ కు తాళం వేయడం మరిచారు. కొద్దిసేపటికే మరొక టీవీఎస్ 50 మోటార్ సైకిల్ లో వనుక కూర్చున్న యువకుడు కిందకు దిగి మోటార్ సైకిల్ వద్దకు వచ్చాడు. మెల్లగా అటు ఇటు గమనిస్తూ తాళాలు తిప్పి మోటార్ సైకిల్ తో ఉడాయించాడు. ఈ దృశ్యాలు సీసీ పుటేజీ ద్వారా బాధితుడు సేకరించారు. ఈ విషయమై పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు బాధితులు సమాయత్త మవుతున్నారు.

